


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 30, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-



# నేడు ఉగాది

## తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

షడ్రుచుల మేళవింపు. ప్రతి తెలుగు కుటుంబం సంవత్సర ఆరంభంగా జరుపుకునే ప్రధాన పండుగ . కాలానుగుణంగా జరుపుకునే ఆంగ్ల సంవత్సరానికి ఉన్న ప్రాధాన్యం కంటే, తెలుగు సంవత్సరాది ఉగాది ను తెలుగు ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఏడాది మొత్తం తీపి,వగరు, చేదు, కారం, పులుపు, ఉప్పు ఇలా షడ్రుచులు కలగలిపిన జీవితం సుఖమయం కావాలని, భగవాన్ నామస్మరణ చేస్తూ భక్తి భావంతో ముందుకు వెళ్తారు తెలుగు ప్రజలు.....

హిందువులకు ఉగాది పండుగ ఎంతో ప్రాముఖ్యమైనది. అంతేకాకుండా కొత్త సంవత్సరంలో మొదటి పండగగా భావిస్తారు. అందుకే హిందువులంతా గుమ్మానికి పూలు కట్టి సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఈ పూజాలో భాగంగా అందరూ దేవుడికి భక్తితో ఉగాది పచ్చడిని సమర్పిస్తారు. ఈ పచ్చడిని ఎందుకు సమర్పిస్తారో, దీని వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

చాలా మందిలో చలి కాలం వదిలి వేసవి కాలం వచ్చే క్రమంలో చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇలాంటి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి ఉగాది పచ్చడి ప్రభావవంతంగా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఆయుర్వేద గుణాలు చాలా రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి ఈ పచ్చడి తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం.

తెలుగు సంవత్సరాది ఉగాది. జీవన రాగాన్ని ఆలపించే కోయిల గానాలూ, మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాద వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది.చైత్ర మాసంలో ప్రకృతి సప్త వర్ణ శోభితం అవుతుంది. మోడువారిన తరువులు చిగురాకుల చీరలు చుట్టి హొయలుపోతాయి. అందాకా మూగబోయిన కోకిల గొంతు సవరించుకుని కిలకిలరావాలు పలికిస్తుంది. పల్లవాలు సోయగాలు. పోతే మల్లెలు మధుర పరిమళాలు వెదజల్లుతాయి. ఎటు చూసినా ఆనందాలూ ఆహ్లాదాలతో హృద్యంగా ఉంటుంది. చైత్ర మాసాన్ని మధుమాసంగానూ పిలుచు కుంటాం. మధువు అంటే తేనె. జీవితం తేనెలా అమృతతుల్యం కావాలనేది ఆంతర్యం.



## లింక్ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచండి

### అధికారులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశం



**అక్షర విజేత, హైదరాబాద్:**
హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

## రిజర్వేషన్ల పెంపును ఆమోదించకపోతే కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగబోనివ్వం

### కామారెడ్డి బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు


వివరాలు 8లో..

## తెలంగాణకు ఫుల్ 'పవర్'

- విరామం లేకుండా విద్యుత్ సప్లయ్
- విద్యుత్ వనరుల విస్తరణలో తెలంగాణ ముందడుగు
- గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ప్రదేశ్‌తో ఎంవోయూ
- పెరిగిన డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ కోసం ఒప్పందాలు
- జల విద్యుత్‌తో విశ్వసనీయత, ఆర్థికంగా ఎంతో మేలు
- స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**అక్షర విజేత, హైదరాబాద్:**
తెలంగాణలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కు, ఆ రాష్ట్ర అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.



## ప్రజలకు గవర్నర్, సీఎం ఉగాది శుభాకాంక్షలు

**అక్షర విజేత, హైదరాబాద్:**
రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నుంచి శ్రీ విశ్వావసునామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలనీ, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని ఇరువురు ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో సమద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరి యాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివద్ధి సాధించి, సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదా యాలు చాటిచెప్పేలా ప్రతిఒక్కరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు.

**పలువురు..** ఉగాది శుభాకాంక్షలు తెలిపినవారిలో అసెంబ్లీ స్పీకర్ బి.ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహ ఉన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు


వివరాలు 2లో..

# జర్నలిస్ట్ శంకర్ అరెస్ట్ హేయమైన చర్య

**అక్షర విజేత గరిడేపల్లి**



గరిడేపల్లి మండల కేంద్రం నందు హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న తెలంగాణం శంకర్ గౌడ్ ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ నేతల చిట్టాను బయటకు తీస్తున్న జర్నలిస్టు శంకర్ పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నశించాలి వాస్తవాలను ప్రజలకు చూపిస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసమా?జర్నలిస్టుల అరెస్టుపై వెంటనే తెలంగాణ డిజిపి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి తెలంగాణలోని జర్నలిస్టులపై దాడులు ఆపకుంటే ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులకు రక్షణగా నిరసన కార్యక్రమాలను చేస్తాం అని మాట్లాడారు

# నేడు ఉగాది

ఉగాది పచ్చడికి కావలసిన పదార్థాలు:
- చింతపండు
- బెల్లం
- వేప
- కారం
- ఉప్పు
- మామిడి



ఈ పదార్థాల ప్రయోజనాలు:

**వేప:** వేప ఆకులు, బెరడు, వేరు, వేప పువ్వు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటన్నింటిని ఆయుర్వేద శాస్త్రంలో ఔషధ మూలికలుగా పేర్కొన్నారు. ఇవి చర్మ వ్యాధులు, వైరల్ ఇన్ఫెక్షన్లు, మధుమేహం, మలేరియా మొదలైన వాటికి దివ్యౌషధంగా పని చేస్తుంది. మామిడి, చింతపండుతో పాటు వేపను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి బాడీలోని విషపదార్థాలు బయటకి వస్తాయి.

**మామిడి:** మామిడి పండ్ల సీజన్ వేసవిలో ప్రారంభమవుతుంది. ఇవి తినడం వల్ల రక్తనాళాల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.ప్రతి రోజూ తినడం వల్ల గ్యాస్ట్రిక్, హార్ట్ బర్న్ సమస్యల నుంచి దూరం చేస్తుంది.బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి ప్రభావవంతంగా సహాయపడుతుంది.

**బెల్లం:** బెల్లం తినడం వల్ల కాలేయం శుభ్రపడుతుంది.ఇందులో ఉండే గుణాలు టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.ఉగాది పచ్చడిలో ఉపయోగించే బెల్లంలో జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి.శరీర రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్లను దూరం చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుంది.

**చింతపండు:** ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాల్లో చింతపండు కూడా ఒక్కటి. ఇది జీర్ణ శక్తిని పెంచడానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే గుణాలు చర్మ సమస్యలను తగ్గించడానికి కూడా సహాయపడతాయి.శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా శరీరంలో మంటను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.

**ఉగాది పచ్చడి తయారి**

ముందుగా ఒక పాత్రలో 5 కప్పుల నీటిని తీసుకోవాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల పొట్టు తీసిన మామిడికాయ ముక్కలను వేయాలి.ఒక టేబుల్ స్పూన్ వేప పువ్వు, మూడు టేబుల్ స్పూన్ బెల్లం వేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఒక టేబుల్ స్పూన్ చింతపండు రసం, రుచికి సరిపడ ఉప్పు కలపండి. వీటన్నింటి మిక్స్ చేస్తే ఉగాది పచ్చడి తయారి పూర్తయినట్లే..

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వాతంత్రం



**అక్షర విజేత గరిడేపల్లి**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వాతంత్రం లభించిందని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యపడిందన్నారు. నాటి పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎన్టీఆర్ , చంద్రబాబు లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల కోసం పేదలను ఆదుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాంతంలో విద్య , వైద్య , ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణలో మిగులు బడ్జెట్ ఉందంటే తెలుగుదేశం చేసిన అభివృద్ధి కారణంగానే సాధ్యపడిందన్నారు . అనగారిన వర్గాల పార్టీ అయినా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , పార్లమెంట్ నాయకులు పోలాగాని సురేష్ గౌడ్ , ఎస్టి సెల్ రాసిన నాయకులు గుగులోతు రవి నాయక్ హుజూర్నగర్ పట్టణ నాయకులు తమ్మిశెట్టి రాములు , గ్రామ నాయకులు మామిడి వెంకన్న గౌడ్, నరసింహ , రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఫుల్ 'పవర్'

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందన్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు)స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తు ను పొందడంలో ఉపకరిస్తాయని అభివర్ణించారు. జల విద్యుత్తు అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది, అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తుందని వివరించారు.

**జలవనరులకు కొదవలేని హిమాచల్‌ప్రదేశ్..**

హిమాచల్ ప్రదేశ్ హిమాలయ పరివాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9నుంచి 10 నెలల పాటు నిరంతరం హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. హిమాచల్ తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హై డల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకుని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, నమ్మకమైన, పర్యావరణ హిత విద్యుత్ అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ ఒప్పందం ముందుకు తీసుకెళుతుందన్నారు.

**నామినేషన్ విధానంలో చేపట్టిన జెన్‌కో..**

ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ విధానంలో చేపడుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ పవర్ వాటాను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. భారతదేశ విద్యుత్ రంగంలో, అంతర్రాష్ట్ర సహకారానికి హిమాచల్ ఒప్పందం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో తోడ్పాటును అందించడమే కాకుండా హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయపడుతుందన్నారు. ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకి, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి పాల్గొన్నారు.

# లింక్ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచండి

వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ పరిధిలో 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలు, విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని చెప్పారు.ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం



**అక్షర విజేత ,మంథని :**

సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, చట్టానికి లోబడి అధికారులంతా జవాబుదారి తనంతో పనిచేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయి శ్రీహర్షతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ఔ% ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారీతనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో పయత్నిస్తున్నామన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.మండల కేంద్రాల్లో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతిరోజూ వేలాది మంది మహిళలు వినియోగించు కుంటున్నారన్నారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500ల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మంథనిలో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, రూ.30లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.
ఈకార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని ఇంచార్జి తహసీల్దార్ గిరి, తహసీల్దార్ లు ఎస్ఈపి ఆర్ కే చక్రవర్తి, ఈఈ పి పి ఆర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ సురేష్, మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బానయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సీనియర్ నాయకులు శశభూషణ్ కాచే, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, సీనియర్ నాయకులు కుడుదుల వెంకన్న, గోటికారి కిషన్ జి, ఒడ్నాల శ్రీనివాస్, యువజన మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఆకుల కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే బేతి రాంరెడ్డి జ్ఞాపకార్థం అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం

**-అన్న ప్రసాద దాతలు బేతి మధుసూదన్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండలం పాములపర్తి గ్రామంలో శనివారం రోజు కీ.శే బేతి రాంరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు బేతి మధుసూదన్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృదేవతల పేరు మీద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మురికి శ్యాంసుందర్ రావు,అర్థం లక్ష్మణ్,బేతి వెంకట్ రెడ్డి,బేతి కిష్టారెడ్డి,మల్లారెడ్డి,బేతి నరసింహారెడ్డి,ఉప్పరి నర్సింగరావు,ఎడెల్లి మల్లేశం,జర్నలిస్టు దొడ్డచారి,కుమ్మరి కరుణాకర్,అహ్మద్,సంపత్ రెడ్డి,సోమ వెంకటేశ్,నాగ శేఖర్,సద్ది స్వామి రెడ్డి,కాళిదాస్,మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి సన్న బియ్యం పంపిణీ

## సాయంత్రం హుజూర్‌నగర్‌లో లాంఛనంగా ప్రారంభం

**అక్షర విజేత, హైదరాబాద్:**



రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నేటి నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభం కానున్నది. ఆదివారం సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట జిల్లా, హుజూరాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గాల్లో సన్నబియ్యం పంపిణీకి సంబంధించి ప్రారంభించే కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా 2.81 కోట్ల మందికి బియ్యం పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కొత్త వారికి రేషన్ కార్డులను జారీ చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేర్లను చేర్చేందుకు అవకాశం కల్పించడంతో లబ్దిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరనున్నట్టు పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. ఇప్పటి వరకు రేషన్‌షాపుల ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండంతో 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యం ప్రజలు ఉపయోగించుకోవడం లేదనీ, దాన్ని రీసైక్లింగ్ కోసం, కోళ్ల పరిశ్రమకు, బ్రేవరేజెస్ తదితరాల వాటి కోసం మళ్లిస్తున్నట్టు పలుమార్లు అధికారుల నిఘాలో బయటపడింది. రాష్ట్రంలో లబ్దిదారులకు ఈ బియ్యం పంపిణీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏడాదికి రూ.10,665 కోట్ల ఖర్చు చేస్తున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5,175 కోట్లు కాగా కేంద్రం వాటా రూ.5,485.5 కోట్లు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, సరఫరా చేస్తున్న బియ్యం ఉద్దేశించిన అవసరానికి ఉపయోగుపడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి సన్నబియ్యం పంపిణీ చేయబోతున్నట్టు పౌరసరఫరాలశాఖ అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి లబ్ది చేకూరనుంది. ఈ పథకం ప్రారంభించేందుకు ముందు సన్నబియ్యాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ కు రూ.500 బోనస్‌ను ప్రకటించింది. దీంతో 2024-25 ఖరీఫ్ సీజన్‌లో రికార్డ్ స్థాయిలో 4.41 లక్షల మంది రైతుల నుంచి 24 లక్షల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు అధికారులు తెలిపారు. వీరికి బోనస్ రూపంలో రూ.1,199 కోట్లను చెల్లించారు.ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని అర్హుల జాబితాలో ఉన్న వారు కూడా ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పొందేందుకు అర్హులని పౌరసరఫరాలశాఖ స్పష్టం చేసింది. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. బియ్యంతోనే సరిపెట్టబోమనీ, మున్ముందు నిత్యావసర సరకుల పంపిణీని కూడా మొదలు పెట్టనున్నట్టు తెలిపారు. రేషన్ డీలర్ల కమిషన్ పెంపునకు ఆలోచిస్తున్నట్టు చెప్పారు.

## ప్రజలందరికీ శ్రీ విశ్వా వసునామ సంవత్సర శుభాకాంక్షలు

**గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు రిప్పల స్వామి**

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ప్రజలందరికీ ముందుగా గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు రిప్పల స్వామి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ,తిథి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు.కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని,కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి,చేదు కలిసిందే జీవితమని,కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు.కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని,ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## శివంపేట మండల ప్రజలకు శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు! తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

అక్షర విజేత, శివంపేట.



శివంపేట మండలంలోని ప్రజలందరికీ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండుగని తెలుగు సంవత్సరం నేటి నుంచి ప్రారంభం అవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని పచ్చడి లోని ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి పత్రిక అని అన్నారు. ఆ దేవుని దయవల్ల నూతన సంవత్సరం అయినా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరంలో శివంపేట మండలప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నాను అని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

## ఇఫ్తార్ విందు




అక్షర విజేత నారాయణపేట/ధన్వాడ

ధన్వాడ మండల కేంద్రము జుమా మజీద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీ సోదరులకు నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెం.పర్ణిక రెడ్డి ఇట్టి రంజాన్ మాసములో ఉపవాస దీక్షలు చేస్తూ ఆ యొక్క అల్లాహ్ ను ప్రార్థిస్తు మానవాలి క్షేమం కోరుతున్న సోదరులందరికి అల్లాహ్ ఆశిస్సులు ఉండాలని కోరుతూ వారి ఆదేశాల మేరకు రంజాన్ మాసములో పరమ పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తున్న మైనారిటీ సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో చిట్టెం మాధవ రెడ్డి నరహరి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా దానం - గంగిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకుడు ఉప్పల కృష్ణమూర్తి సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుకునూర్ పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ కు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు.అనంతరం గంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, అమావాస్య రోజున అన్నదానం చేసి పుణ్యం లభిస్తుందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్,ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భద్రయ్య, ఉప్పల కృష్ణమూర్తి,సిరిపురం సత్యనారాయణ, గంగిశెట్టి ఉమేష్, ఉప్పల రమేష్,సత్యం,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు ఆమడ దూరంలో ప్రభుత్వ వైద్య సేవలు



**పట్టించుకోని అధికారులు...**
**ప్రమాదానికి గురైన ఆశా వర్కర్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**
**ఆశాలపై అదనపు పనిభారం తగ్గించాలి**
**సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్**

అక్షర విజేత, ఇల్లంతకుంట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు ఆమడ దూరంలో ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. ఇల్లంతకుంట పిహెచ్సి పరిధిలోని రహీంఖాన్ పేట్ సబ్ సెంటర్ లో పనిచేస్తున్న పద్మ, తార, ఎల్లవ్వ అనే ఆశ వర్కర్లు వెల్దిపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆశ వర్కర్ లేకపోవడంతో అధికారుల ఒత్తిడితో అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. శనివారం వెల్దిపూర్ గ్రామంలో లెప్రసీ సర్వే పూర్తిచేసుకుని తిరిగి ఆటోలో వెళుతున్న క్రమంలో ముందున్న ఆటోని ఢీకొనడంతో ప్రమాదంలో ముగ్గురు ఆశాలకు గాయాలయ్యాయి. అందులో పద్మ అనే ఆశ వర్కర్ భుజానికి బలంగా దెబ్బ తగలడంతో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు ఆశాలను పట్టించుకోకపోగా వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, ఆశ వర్కర్లకు వైద్య సేవలు అందించలేమని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. కాగా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందిన ఆశ వర్కర్లను సిఐటియు జిల్లా నాయకత్వం పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడి పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకే జిల్లాలో వైద్య సదుపాయం అందలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. నిత్యం రోగులకు వైద్య సహాయం అందించే ఆశాలకే సరైన వైద్యం అందించలేని వైద్యాధికారులు, సామాన్య ప్రజలకు వైద్య సేవలను ఎలా అందిస్తారని ప్రశ్నించారు. వెల్దిపూర్ గ్రామంలో 6 సంవత్సరాల నుండి ఆశ వర్కర్ లేకపోవడంతో అక్కడ అదనపు పనులు చేయడం వలన ఈ ప్రమాదం జరిగిందని జిల్లాలో ఆశ వర్కర్లపై అధికారులు అదనపు పనిభారం మోపడం సరికాదన్నారు. సంబంధిత జిల్లా వైద్యాధికారులు, కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన ఆశాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లాలో ఖాళీగా ఉన్న ఆశా ఖాళీలను భర్తీ చేసి ఆశ వర్కర్లపై పనిభారం తగ్గించాలని కోరారు. లేనిపక్షంలో ఆశ వర్కర్స్ సీనియర్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, జిందం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పోలీసు ప్రతిష్టను పెంచేలా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:

సమాజంలో పోలీసు ప్రతిష్టను పెంచేలా క్రమశిక్షణతో విధులు నిర్వహించి మంచిపేరు తేవాలని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ పోలీసు సిబ్బందికి సూచించారు. శనివారం నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన పరేడ్ కార్యాక్రమానికి ముఖ్య అతిదులుగా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ హజరయ్యారు. ఈ సందర్భంగా సిబ్బందికి గల సమస్యలను తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో " దర్బార్‌లి కార్యాక్రమం నిర్వహించగా అందులో సిబ్బందికి ఉన్నటువంటి వారి సమస్యలు, సందేహాలు, బాగోగులు గూర్చి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వ్ (మహిళలు, పురుషులు) పోలిస్ సిబ్బందికి హెూమ్ గార్డ్స్ (మహిళలు, పురుషులు) సిబ్బందికి గల సమస్యలను పోలీస్ కమీషనర్ క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వారి పరిష్కారానికి సత్వర చర్యలకు ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బందికి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్ పెక్టర్ సతీష్ (హెూమ్ గార్డ్స్), తిరుపతి (అడ్మిన్), ఆర్.ఎస్.ఐలు శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, దేవి సింగ్ శేషారావు, దత్తు, ఆఫీస్ సూపర్డెంట్లు, శంకర , బషీర్ అహ్మద్ , వనజ రాణి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు షకిల్ పాషా, సిబ్బంది హజరయినారు.

## పట్టుదలతో ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం

### అంబటిపల్లి గ్రామం నుండి భారత సరిహద్దుల్లోకి యువతకు ఆదర్శం రాళ్ల బండి శివమణి

అక్షర విజేత, మహాదేవపూర్:




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మారుమూల గ్రామమైన అంబటిపల్లి గ్రామానికి చెందిన రాళ్ల బండి రాజయ్య మాధవిల కుమారుడు రాళ్ల బండి శివమణి 20 పట్టుదలతో ఓటమి ఎదురైన తన లక్ష్యాన్ని చేరుకోవాలని తపనతో ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ ఆర్మీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి మెరిట్ లిస్టులో ఆర్మీ జనరల్ డ్యూటీ క్యాటగిరిలో ఎంపిక అయ్యాడు. శివమణి ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శివమణి తల్లిదండ్రులది ఒక నిరుపేద కుటుంబం. తండ్రి రాజయ్య ఒక లారీ డ్రైవర్ తన కుటుంబ పోషణ కొరకు లారీ డ్రైవర్ గా చేస్తున్నాడు. తల్లి మాధవి కూలీ పనికి వెళుతూ కుటుంబ పోషణ నడిపించేది. తమ తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన శివమణి తన స్కూలు చదివే నాటి నుండే తనకి ఆర్మీలో ఉద్యోగం సాధించాలి అనే తపనతో కష్టపడుతూ మూడుసార్లు ఓటమి ఎదురైన నాలుగవ ప్రయత్నంలో తాను విజయం సాధించి ఆర్మీలో ఉద్యోగం పొందాడు. చిన్న వయసులోనే ఓటమి ఎదురైన తట్టుకొని మళ్లీ ప్రయత్నించి తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాడు. నేడు ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచాడు.తమ తల్లిదండ్రులు కష్టపడుతూ తనను చదివించారని, వారి కృషి వల్లే నేను ఈరోజు ఆర్మీకి ఎంపిక అయ్యానని శివమణి తెలిపాడు. ఈ దేశం కోసం సేవ చేయాలనే తన లక్ష్యం నెరవేరిందని అన్నాడు.. ఎంతో కష్టపడి తనని తల్లిదండ్రులు చదివించారని తమ కష్టానికి ప్రతిఫలం దక్కిందని శివమణి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన శివమణి నీ గ్రామస్తులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అతనిని అభినందించారు. నేటి యువత ఒక్క ఓటమి ఎదురైతే నిరాశ చెందుతున్నారని ప్రయత్నించడంలో ఎప్పుడు విఫలం కావద్దని. ఓటమి ఎదుర్కొని విజయం సాధించిన శివమణి ఆదర్శంగా తీసుకొని యువత ఉద్యోగాలను సాధించాలని గ్రామస్తులు అన్నారు.తన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు.మిత్రులకు, గురువులకు . శివమణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.

## ప్రజలందరికీ శ్రీ విశ్వా వసునామ సంవత్సర శుభాకాంక్షలు

**- 16 వ వార్డు అధ్యక్షులు దాకని భిక్షపతి**

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన 16 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముందుగా ప్రజలందరికీ ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ,తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు.కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని,కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి,చేదు కలిసిందే జీవితమని,కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూరి చేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు.కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని,ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.పోచమ్మ,ముత్యాలమ్మ అమ్మవారి కరుణ కటాక్షాలు,ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉగాది పర్వదిన సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు పంచాంగ శ్రవణం ఉన్నది కాబట్టి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్యలు,దాతలు కుటుంబ సమేతంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి మాత గుడి నిర్మాణ ప్రాంగణంలో జరుగుతుంది కాబట్టి అందరూ హాజరుకావాలని అన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల... వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిగ్రీ కాలేజ్ నాలుగో వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ఆమె మాటల్లో, ప్రతి విద్యార్థి ఆర్థిక పరిస్థితులు ఎంతగానో ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఉచిత విద్య అందించడం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య



విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనతో ప్రాంతీయ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థతలను అభివృద్ధి చేయడానికి ఇది గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విజయం సాధించేందుకు ఈ కళాశాల మరింత తోడ్పడాలని ఆకాంక్షించారు. ఉచిత విద్యను అందించేందుకు తీసుకున్న చర్యలు, విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కాకుండా, సమాజ అభివృద్ధికి పునాది వేస్తాయని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, అధ్యాపకులు, మాజీ కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి పట్టణ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

మాజీ పట్టణ అద్యక్షుడు ముద్దం తిరుపతి

అక్షర విజేత,చొప్పదండి:



పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయి. మన ముంగిళ్లకు వచ్చిన 'ఉగాది' తెలుగువారి వారసత్వపు పండుగ. విశ్వావసు అనే గంధర్వుడు పేరుతో వచ్చిన ఈ ఉగాది పండుగ తరుణాన తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు సంకేతంగా భావిస్తాము. గత ప్రభుత్వ పాలన కష్టాలమయమైపోగా %-% ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన తెలంగాణ లో ప్రజల ముంగిటకు వచ్చింది. చైత్ర మాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది... తెలుగు లోగిళ్ళను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# కూచిపూడి నృత్యంలో.. శివానికి నంది అవార్డు



అక్షరవిజేత,పాపన్నపేట

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ అధ్వర్యంలో హైద్రాబాద్ లో జరిగిన కూచివూడి నృత్య పోటీల్లో మెదక్ నృత్య టీచర్ శివానికి నంది అవార్డు లభించింది. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో మెదక్ పట్టణానికి చెందిన నటరాజ కళారోరణం టీచర్ తో పాటు వైష్ణవి విద్యార్థులు విన్నుయి,లక్ష్మి సహస్ర, నివారిక,విద్యశ్రీ,మేదశ్రీశాన్వి,వైశాలి.వ్. వైష్ణవి శానీ,భమశ్రీలను కన్సోటీషన్ బహుమతులను అందజేసి అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు



**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**పెంచిన ఇంటి పన్నుల విషయాన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్తాను - చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**




అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్, ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,తో కలిసి దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసారని, కేవలం కేంద్ర ప్రభుత్వా నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అమృత్ మిషన్ నిధులతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పన్నుల పెంపు కారణంగా సామాన్య ప్రజలకు భారం కలిగించడంతోపాటు మధ్యతరగతి కుటుంబాల జీవితాలలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. వెంటనే పన్నుల పెంపును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద ప్రజలను ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అంగడి కిష్టపూర్.. గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష

**భద్రాచల రామయ్యకు మా తలంబ్రాలు మా అదృష్టమన్నారు.**

**రామకోటి రామరాజు సేవలు అమోఘం అన్న బల్లి శ్రీనివాస్**




అక్షర విజేత గజ్వేల్ :

భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ,గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ.అందులో భాగంగా శనివారం రోజు మర్కూక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామానికి తలంబ్రాలు, కళాశాలు తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ని స్వాగతం పలికారు. అనంతరం శివాలయం వద్ద భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి జెలియజేశారు.ఈ సందర్బంగా శివాలయం అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న నిర్వీరామ ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని మా గ్రామానికి రెండోసారి తలంబ్రాలు తీసుకురావడం అదృష్టం అన్నారు. భక్తులు మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్, నారెడ్డి వెంకట్ రెడ్డి, మైపాల్, అర్చకులు వెంకట్ నర్సింహా శర్మ, వీరేశం, భక్తులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది సంబరాలు

అక్షర విజేత గజ్వేల్:



గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో శనివారం రోజు తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేష్ అధ్యక్షత వహించి, విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపి, ఉగాది పండుగ ప్రాధాన్యత గూర్చి వివరించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఆర్.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో షడ్రుచులు లాగా కష్టసుఖాలను కూడా సమంగా పంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ వస్త్రధారణ పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా సాంప్రదాయ వస్త్రాలతో హాజరై తెలుగువారి కట్టుబొట్టు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను వారి ఆహార్యంతో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కెప్టెన్ భవాని, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ అలివేలు, డాక్టర్ మహేందర్, డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ రామచంద్రం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పెద్దిరాజు,డాక్టర్ అమల దేవి, మార్కండేయ,డాక్టర్ జ్యోతి, శివ, పద్మ, భావన,శ్రీధర్,వెంకట రమణ, చాంద్ పాషా,సాయి రమేష్, మంజుల మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోసన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో సంతోషం


**చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్**

అక్షర విజేత,చొప్పదండి:



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడంతో వారిలో సంతోషం తాండవిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ అన్నారు నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం సన్నబియాన్ని పంపిణీ చేసే సందర్భంగా ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలను నెరవేర్చడంతో పాటు గ్యారంటీలలో లేని పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఎన్నికల సమయంలో సన్నబియాన్ని పంపిణీ చేస్తామని చెప్పకుండానే దీనిని ప్రస్తుతం అమలు చేయడం వల్ల అందరూ మనసుల్లో ఆనందం నిండుకుంటుందని అన్నారు గతంలో పౌరసరఫరాల శాఖ నుండి నిరుపేదలకు ఇచ్చిన బియ్యము దొడ్డుగా ఉండడము పురుగులు ఉండడం తో ఆ బియ్యాన్నినిరుపేదలు తినలేక ఇబ్బందులు పడ్డారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో అంగన్వాడి సెంటర్లలో అందజేస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలకు అందివాలనే సంకల్పంతోనే సన్నబియాల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ బియ్యంతీసుకున్న పేదలు ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేస్తారని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

## శివంపేట మండల ప్రజలకు శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు! తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!




**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండలంలోని ప్రజలందరికీ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లా దుతూ ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండుగని తెలుగు సంవత్సరం నేటి నుంచి ప్రారంభం అవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుం దని అన్నారు. ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని పచ్చడి లోని ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి పత్రిక అని అన్నారు. ఆ దేవుని దయ వల్ల నూతన సంవత్సరం అయినా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరంలో శివంపేట మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరు కుంటున్నాను అని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

## మెదక్- బొడ్మట్ పల్లి- మెటల్ కుంట రోడ్డును జాతీయ రహదారులుగా మార్చాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి- ఎంపీ రఘునందన్ రావు కల్సి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కి ప్రతిపాదనలు అందజేశా

**జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జోగినాథ్**

**అక్షరవిజేత,పాపన్నపేట**

మెదక్-బొడ్మట్ పల్లి, అల్లాదుర్గం-మెటల్ కుంట రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జోగినాథ్ గుప్తా అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ రెండు రోడ్లను జాతీయ రహదారులుగా మారిస్తే ఉమ్మడి జిల్లా వాసు లకు ఎంతో మేలు కలుగుతుందన్నారు.జాతీయ రహదారి నిర్మాణంతో ప్రజలకు దూరభారం తగ్గుతుందని పేర్కొన్నారు.ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రస్తుతం ఉన్న రోడ్డునే జాతీయ రహదారిగా మార్చాలని కోరారు.ఈ విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీనీ కలిసి వినతి పత్రం, ప్రతిపాదనలు అందజేసినట్లు తెలిపారు.ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## భౌతిక -రసాయన శాస్త్రాన్ని అఖండ స్థాయికి చేర్చిన అశ్విని



**అక్షర విజేత గజ్వేల్ :**

మర్కూక్ మండలం దామరకుంట గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని అశ్విని పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అయిన వై చిన్న బ్రహ్మయ్య అందించిన జ్ఞానాన్ని మోసి,125 మూలకాలను సంకేతాలతో సహా,అనితర సాధ్యం కానీ అతి తక్కువ సమయంలో అందరు మంత్ర ముగ్ధులు అయ్యేలా ప్రదర్శన చేసి భౌతిక -రసాయన శాస్త్రాన్ని అఖండ స్థాయికి చేర్చిన అశ్విని జ్ఞానం అమోగమని పాఠశాల ఉపాధ్యాయులు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు బ్రహ్మయ్య మాట్లాడుతూ చెన్నైలో నిర్వహించిన కలం వరల్డ్ కార్యక్రమంలో 58 సెకండ్లలో 125 మూలకాలను చెప్పి వరల్డ్ రికార్డు సృష్టించిన దామరకుంట విద్యార్థిని అశ్విని అని అన్నారు.జాతీయగీతాన్ని పాడడానికి 52 సెకండ్స్ సమయం తీసుకుంటే 125 మూలకాలని సంకేతాలతో సహా కేవలం 58 సెకండ్స్ లలో పూర్తిచేసి అంతర్జాతీయ స్థాయికి మన సిద్ధిపేట జిల్లాని ,దామరకుంట కీర్తి ప్రతిష్టలని తీసుకెళ్లిన అఖండ దీపం అశ్విని అని అన్నారు. విజయం మరియు జ్ఞానం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదు అని కడు పేదరికంలో జన్మించి కష్టాలని సైతము ఇష్టాలుగా మార్చుకొని చదువే ధ్యేయముగా జ్ఞానమే సర్వస్వముగా వెలిసి నిరూపించిన విద్యార్థిని అశ్విని నీ అభినందించారు. ఇలాంటి ఆణిముత్యాన్ని తయారు చేసిన చిన్న బ్రహ్మయ్యకి, పూర్తి సహాయ సహకారం అందించి ప్రోత్సహించిన ,స్థానిక మండల అధికారి,ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాములుకు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డికి,అమ్మ ఆదర్శ కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

# కాంగ్రెస్ డిక్లరేషన్లు ఇక చెత్తబుట్ట దాఖలే, హామీలు ఎగ్గొట్టే నైజం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



ఇచ్చిన మాటపై నిలబడే తత్వం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే లేదని, ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు చెత్తబుట్ట దాఖలు చేసినట్లేనని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటపై నిలబడే తత్వం కాంగ్రెస్ డీఎన్ఏలోనే లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ చెత్తబుట్లో వేశారని ఆరోపించారు. రూ. 3లక్షల 60 వేల కోట్ల బడ్జెట్లో రూ.60వేల కోట్లు కమిషన్ల రూపంలో మాయమవుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు డిక్లరేషన్లను ప్రకటిస్తూ అన్ని వర్గాల ఓట్లను దండుకొన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ డిక్లరేషన్లను చెత్తబుట్టలో పడేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు రైతులను మహిళలను - విద్యార్థులను - నిరుద్యోగులను - యావత్ తెలంగాణ జనులను మోసం చేసిందని ఆరోపించారు. వరంగల్ భద్రకాళీ సాక్షిగా నాడు ఎన్నిక సమయంలో పిసిసి అధ్యక్షుడిగా ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, గృహజ్యోతి వెలుగులు లేవు, రైతు భరోసా - పైసల్ లేవు, ఇందిరమ్మ ఇండ్లు - ఐదు లక్షలు రాలే - ఇంటి జాగా జాడలేదు అని అన్నారు. చేయుత - పింఛన్ పెరిగింది లేదు, యువ వికాసం - నయా మోసం అని తెలిపారు. మహాలక్ష్మీ - పథకం ప్రస్తావనే లేదు, పైసల్ ఎకౌంట్ల పడలేదు అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 నెలల కాలంలో రూ. లక్షా 60వేల కోట్లు అప్పు చేసిందని మండిపడ్డారు. మహిళా స్వశక్తికరణ మరియు మహాలక్ష్మి పథకం నిధులు ఎక్కడ? మహిళలని కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం ఏమి చేసింది? మహాలక్ష్మి పథకానికి గత బడ్జెట్లో ప్రస్తావన లేదు, తాజా బడ్జెట్లో కూడా ఈ పథకం పక్కకు పెట్టారు అని అన్నారు. అంబేద్కర్ అభయహస్త పథకం నిధులు ఎక్కడ? రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ నిండా మోసాలు చేస్తుండగా గత ప్రభుత్వం గారడీ మాటలతో మోసం చేస్తే వీళ్ళు గారడీ అంకెలతో మోసం చేస్తున్నారు అని తెలిపారు. 17 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, బడ్జెట్లో ఇందుకు సంబంధించిన ప్రస్తావన సైతం లేదన్నారు. 10లక్షల మంది పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ కుంటుపడిందని, ఆరోగ్యశాఖకు 8 శాతానికి బదులు 4 శాతం కేటాయించడంతో పేదలు వైద్యానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. 52 శాతం ఉన్న బీసీల సంఖ్యను కులగనణ ద్వారా తగ్గించారని ధన్పాల్ విమర్శించారు. రూ. 7 లక్షల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిన విషయం స్వయానా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులతో పాటు గిరిజనులకు సైతం రూ.12 లక్షల ఆర్థికసాయాన్ని అందజేస్తామని ప్రకటించిందని, తాజాగా ప్రకటించిన బడ్జెట్ లో దాని ప్రస్తావనే లేదని తెలిపారు. ప్రభుత్వం పింఛన్ పెంపుకు నిధులు ఎక్కడ అని అన్నారు. చేయూత పథకం కింద కాంగ్రెస్ పార్టీ నాలుగు వేలకు పెన్షన్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పెంచే వాగ్దానాల ప్రకారం 27 వేల కోట్లు అవసరం కానీ 14,861 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు, కొత్తగా 10 లక్షల పింఛన్దారులకు పెన్షన్ ఎలా అందిస్తారో చెప్పాలని అని తెలిపారు. ఫీజు రీయింబర్సమెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది మేమె అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ - బకాయిల తీర్చేందుకు నిధులు ఎక్కడ? కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికేట్లు, హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో ఎలా ఇబ్బందులు పెట్టాయో చూశాం అని తెలిపారు. విద్యాభివృద్ధికి నిధులు ఎక్కడ? కాంగ్రెస్ 15% బడ్జెట్ విద్యకు కేటాయిస్తామని చెప్పింది, కానీ కేవలం 6.7శాతం మాత్రమే కేటాయించారని, 45,000 కోట్లు ప్రామిస్ చేసినప్పటికీ 6.7శాతం అంటే ?20,000 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. విద్యాశాఖకు 15 నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రి లేరని, కాంగ్రెస్ హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించలేదన్నారు. 5 లక్షల విద్యాభరోసా కార్డు, ఫీజు రీయింబర్స్మెంట్ గురించి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాళం రాజు, మండల అధ్యక్షులు తారక్ వేణు, గడ్డం రాజు, ఆనందరావు, నాగరాజు, తాజా మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, బట్టు రాఘవేందర్, కిషోర్ ఇప్పకాయల, శ్రీధర్ పంచరెడ్డి, ఇల్లెందుల ప్రభాకర్, సాయివర్ధన్, ముత్యాలు, బీజేపీ నాయకులు పుట్ట వీరేందర్, చిన్నకారి నరేష్, మఠం పవన్, భాస్కర్, పవన్ ముండద, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం పెంట క్యాంప్ గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నిజాఃమాబాద్ పార్లమెంట్ తెలుగు యువత ఇంచార్జ్ ఏతొండ రాజేందర్. బోధన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోపాల్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఈరోజుకి 43 సంవత్సరాలు గడుస్తున్న కూడా ఆ మహానుభావుడు పెట్టిన పార్టీ లో ఉండడం మా అందరి అదృష్టం అని ఆయన గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న ప్రజల శ్రేయస్సు కోసం నిలబడే ఏకైక పార్టీ తెలుగుదేశమని, దానికి కార్యకర్తలే వారసులు, తెలుగు ప్రజలే దేవుళ్లు ఇన్ని సంవత్సరాల ఎన్ని కష్టాలు వచ్చిన కూడా ఎన్ని ఒడి దుడుకులు వచ్చినా పార్టీ జెండాను భుజాన మోస్తున్న ప్రతీ కార్యకర్తకు పాదాభి వందనం చేస్తూ తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు. జోహార్ అన్న ఎన్.టి. ఆర్ జై తెలుగుదేశం జైచంద్రబాబు, జై లోకేష్ బాబు, నిజాఃమాబాద్ పార్లమెంట్ తెలుగు యువత ఇంచార్జ్ ఏతొండ రాజేందర్. బోధన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోపాల్ రెడ్డి, యార్లగడ్డ ఈశ్వరరావు, సచిన్ పటేల్, పెగడపల్లి కృష్ణారెడ్డి, అడ్వకేట్ హనుమంతరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగాలు సాధించిన సి.ఎస్.ఐ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్స్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నిజామాబాద్ నగరంలోని సి.ఎస్.ఐ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ సి సి క్యాడేట్స్ కే . నితిన్, పి. సాయితేజ బిఎస్సి మూడవ సంవత్సరం, కే.గణేష్ బిఎ మూడవ సంవత్సరం చదువుతున్నవిద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ఎన్సిసి అధికారి కెప్టెన్ ఎం. రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విద్యార్థులు ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యరావు , ఉపాధ్యాయ బృందం క్యాడేట్స్ లకు అభినందనలు తెలియజేశారు. వీరికి ఎన్ సి సి వివిధ రంగాలలో తర్ఫీదు ఇప్పించుటలో అన్నివిధాలుగా సహాయసాకారాలు అందించిన 12 తెలంగాణ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యర్ కు కళాశాల ప్రిన్సిపల్ భాగ్య రావు ఎన్ సి సి అధికారి కెప్టెన్ రాజేశ్వర్ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అగ్ని వీర్ ఉద్యోగాలలో ఎన్ సీ సీ క్యాండిడేట్స్ కు 20శాతం రిజర్వేషన్ ఉందని ఎం రాజేశ్వర్ తెలిపారు.

## ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది “ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలుగచేయాలని, ప్రజలందరు ఎలాంటి అభద్రతాభావంతో లేకుండా సుఖశాంతులతో ఉండాలని నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని ప్రజలందరకి పోలీస్ శాఖ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు.

# దరఖాస్తు చేసిన మొత్తంలో 50శాతం సీఎంఆర్ నిధి సహాయం మంజూరు చేయాలి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించే మొత్తం దరఖాస్తు చేసిన మొత్తంల కనీసం 50శాతం నిధులైనా మంజూరు చేయవలసిన అవసరం ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 130 మంది లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పంపిణీ చేశారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 130 మందికి, రూ.32,36,500 రూపాయల చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్ధిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలో ఘనంగా ఉగాది రంజాన్,వేడుకలు

**సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**
**అలరించిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**
**సర్వ మతాల సారం ఒక్కటే**
**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి**









**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

పాఠశాలలో ఘనంగా ముందస్తుగా ఉగాది రంజాన్ పర్వదిన పండుగలను పురస్కరించుకొని శనివారం నాడు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అన్నారు. ముందుగా విద్యార్థులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది,రంజా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .పండగలను పురస్కరించుకొని ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, తిధి వార, నక్షత్రాల, గురించి విపులంగా అవగాహన కల్పించారు.ఋతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతుందన్నారు. ఉగాది తెలుగు లోగిళ్ళలో నవ కాంతులను నింపుతుందని చెప్పారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేలమని , కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని, కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని, జీవితమంటే తీపి చేదుల కలయిక అని, అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో ముస్లిం హిందూ పిల్లలు వారి సాంప్రదాయ దుస్తుల వేషధారణలో విద్యార్థులు మెరిసారు. విద్యార్థుల ఐక్యత భావన చూస్తే చాలా సంతోషం కలిగిస్తుందని ఆమె వివరించారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరీ సోదరీమణుల పండుగ వేడుకలు పురస్కరించుకొని పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సర్వ మతాల సారం ఒక్కటేనని ఉషారాణి అన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగపై విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటారని చెప్పారు. దైవభక్తి శాంతి,సమైక్యతకు సోదర స్నేహ భావాలు , దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ పర్వదినం అన్నారు. ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషులలో ప్రేమ సోదర భావం మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశం అన్నారు.అనంతరం ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో అలరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాల ఉపాధ్యాయులు అర్చన, శిరీన్, స్వప్న, శ్యామల, రజియా, ఖాజా, దీపిక, పద్మ, సరిత, శోభ రాణి, ఫారహీన్, స్వాతి, జ్యోతి, మల్లమ్మ, రుక్సానా, రేణుక, ఫజల్, సంతోషి, శ్రీ లలిత, హేమ లత, కల్పనా, ఆమనీ, కవిత, సుజాత, గీత రాణి, ప్రియాంక, కృష్ణ వేణి, సంతోషి, స్వరూప, భాగ్య లక్ష్మి, మహబూబ్, శామీమ్, జభిమున్నిసా, మధుప్రియ, మాధవి, సరిత, పోచమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉండకుండా ప్రతి భక్తుడు కడుపునిండా భోజనం చేసి వెళ్లాల్సిందే

**శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

దైవ దర్శనానికి వచ్చిన ఏ ఒక్క భక్తుడు ఆకలితో అలమటించకూడదని ప్రతి ఒక్కరూ కడుపు నిండా భోజనం చేసి వెళ్లాలని శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఫౌండర్ లు పేర్కొన్నారు. శనివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య పురస్కరించుకుని వచ్చిన వేలాది భక్తులకు ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి శని అమావాస్య, శని త్రయోదశి రోజున శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్లు ఎం రాజేందర్ గౌడ్, టి శ్రీనివాస్, డి ప్రకాష్, సిద్ధ రామమూర్తి తెలంగాణ జాయింట్ సెక్రెటరీ కోణారెడ్డి తెలంగాణ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆకుల సతీష్ శబరి శ్రీనివాస్ రెడ్డి మర్రి కృష్ణారెడ్డి తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**రాములు యాదవ్ పార్లమెంట్ నియోజకవర్గ హాధక్ కమిటీ మెంబర్**



**అక్షర విజేత నారాయణపేట/దామరగిద్ద**

నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 నా స్థాపించిన తొమ్మిది నెలలకి పార్టీ అధికారంలోకి వచ్చి పటేల్ ఇప్పటివారి వస్తున్న రద్దుచేసి ప్రజలకు రెండవసారి స్వాతంత్రం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఉన్న ఎన్టీఆర్ స్థాపిస్తే దానిని ముందుకు తీసుకుని నడిపించిన వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2 కీలోబీయ్యం ప్రజలకు అందించడం జరిగింది తాలుకాలు రద్దుచేసి మండలీక వ్యవస్థ తెచ్చి ప్రజలవద్ధకు పాలన తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో ఒక తిరుగులేని శక్తిగా మారబోతోంది తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చసీన వారు ఎడకనవడకుండపోయరు అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి లో సమనహక్కుకల్పించి పురుషులతో సమానంగా హక్కు కల్పించారు బడుగు బలహీన వర్గాల ను చట్టసభల్లో నిలిపిన పార్టీ బడుగు బలహీన వర్గాలు తెలంగాణా లో తెలుగు దేశం పార్టీ ఆశీర్వదించాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ పార్లమెంట్ నియోజ కవర్గ హాధక్ కమిటీ మెంబర్ మొగులప్ప తిమ్మరేడ్డి విరన్నగౌడ్ .నందు.వేంకటప్ప.నారాయణ రాజు కన్కప్ప.బుగ్గప్ప అంజప్ప నర్సప్ప బసప్ప తదితరులు పాల్గొన్నారు

## నుడా చైర్మన్ ను కలిసిన సాయి నగర్ కాలనీ వాసులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని సాయినగర్ కాలనీ వాసులు మున్సిపల్ ఆఫీస్ లో నుడా చైర్మన్ కేశ వేణుకి కాలనీ అధ్యక్షులు రమణ స్వామి ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించారు. తమ కాలనీ కి సాయినగర్ రోడ్డు నం 3 లో డ్రైనేజీ లు, రోడ్డు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మున్నా నాయక్, ప్రకాష్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



# బిసిటియు డైరీ ని ఆవిష్కరించిన జిల్లా పోలీసు కమీషనర్ సాయి చైతన్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

బిసి ఉపాధ్యాయ సంఘం డైరీ ని పోలిసు కమిషనర్ సాయి చైతన్య ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనరేట్ లో కార్యాలయంలో సీపీ మాట్లాడుతూ బిసి ఉపాధ్యాయ సంఘం చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, బిసిటియు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్, సలహాదారులు రమణ స్వామి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ లోముందస్తు ఉగాది వేడుకలు



**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ ఆదర్శ పాఠశాల లో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించి ఉగాది పచ్చడి విద్యార్థులందరికీ రుచి చూపించారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుందన్నారు.ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారుతెల్గుగువారే కాకుండా మరాఠీలు కూడా ఉగాది రోజు 'గుడిపడ్వా'గా,తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతో,సిక్కులు 'వైశాఖీ'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్' గా జరుపుకుంటారన్నారు.ఉగాది పచ్చడి షడ్రచుల సమ్మేళనం అని,ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది.చేదు అనుభవాలను త్యజించి మధుర అనుభవాలను అన్వేషించుకుంటూ నూతన సంవత్సరంలో లక్ష్యసాధనకై పరిశ్రమించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అందెల వ్యాఖ్యలపై భగ్గుమన్న గులాబీ శ్రేణులు

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్ను విషయంలో రాద్ధాంతం చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,పై మతి తప్పి అవగాహన రాహిత్యంతో చేసిన కారు కూతలను ఖండించిన గులాబీ శ్రేణులు.అమావాస్య చంద్రుడిలా శ్రీరాములు యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, వాట్సాప్ యూనివర్సిటీ కి అలవాటు పడ్డ ఈ బీజేపీ అంధ భక్తులకు జ్ఞానోదయం కలిగి ప్రజాస్వామ్య పద్ధతిలో మాట్లాడాలని గులాబీ శ్రేణులు హితువు పలికారు.. భవిష్యత్తులో ఇలాంటి చౌక బారు విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు..8 ఎంపీలు గెలిచిన బిజెపి రాష్ట్రానికి బడ్జెట్లో శూన్య హస్తాలు గా మిగిల్చారని ఎద్దేవా చేశారు.



# వేలాది భక్తులచే సామూహిక తైలాభిషేకాలు అందుకున్న ఎన్కతల శ్రీ శనీశ్వర స్వామి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వేలాది భక్తులచే సామూహిక తలాభిషేకాలు అందుకున్నఎన్కతల ఈ శనీశ్వర స్వామి కి భక్తులు తండోపదండాలుగా తరలివచ్చి సామూహిక తలాభిషేకాలు నిర్వహించారు శనివారం శని అమావాస్య పురస్కరించుకుని మోమిన్ పేట మండల పరిధిలో ఉన్నటువంటి శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్నటువంటి శ్రీ శనీశ్వర స్వామికి నల్లని నువ్వుల నూనె నల్లని గుడ్డ ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహించారు



తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రారంభమైన సామూహిక తైలాభిషేకాలు రాత్రి వరకు జరిగాయి ఎన్కతల శ్రీ శనీశ్వర స్వామికి శని అమావాస్య రోజు

తైలాభిషేకాలు నిర్వహిస్తే మనిషికి పట్టిన శని వీడుతుందని భక్తుల నమ్మకం శని త్రయోదశి శని అమావాస్య శనీశ్వరునికి అతి ప్రీతి అయిన రోజు కావున శని అమావాస్య ఉన్నందున భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు భక్తులకు ఇలాంటి ఇబ్బంది పలిచకుండా దేవాదాయ శాఖ ఈవో నరేందర్ అన్ని ఏర్పాట్లు చేశారు మోమిన్ పేట సిఐ వెంకట్ ఆధ్వర్యంలో నవాబుపేట మోమిన్ పేట మర్పల్లి వికారాబాద్ ఎస్ఐ లు ఏ ఎస్ ఐ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ లతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# రైతులకు కేంద్రం భారీ ఊరట-ఎరువులపై సబ్సిడీ పెంచుతూ కేబినెట్ నిర్ణయం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఖరీఫ్ లో రైతులకు భారీ ఊరట నిచ్చేలా ఖరీఫ్ సీజన్ 2025లో ఎరువులపై భారీ సబ్సిడీని అందించేలా ప్రధాని కేబినెట్ నిర్ణయం తీసుకోవడంవల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి శనివారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా రైతులకు ఊరట కల్గించేలా మంత్రి వర్గం నిర్ణయాలు తీసుకుందని ఖరీఫ్ సీజన్ -2025 (01.04.2025 నుండి 30.09.2025 వరకు) ఈ ఖరీఫ్ సీజన్లో ఫాస్పేట్, పొటాష్ ఎరువులపై సబ్సిడీని కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. ధీని ద్వారా ఖరీఫ్ సీజన్ 2025 కోసం సుమారు రూ.37,216.15 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ఏడాదితో పోల్చితే 50 శాతం సబ్సిడీ పెరిగిందని ,ఇది రబీ సీజన్ 2024-25 కోసం అవసరమైన బడ్జెట్ కంటే దాదాపు రూ.13,000 కోట్లు ఎక్కువ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి తెలిపారు. దీని ద్వారా రైతులకు తక్కువ ధరలకు, సబ్సిడీతో, సరసమైన రేట్లకు ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 50 కేజీల యూరియా బస్తా 2450 ఉంటే 2183.50 సబ్సిడీ ఇస్తు కేవలం రైతుకు 266.50 ఇవ్వడం జరుగుతుందని, 50 కేజీల డిఏపి బస్తా 4073 ఉంటే 2723 సబ్సిడీ ఇస్తు కేవలం రైతుకు 1350 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతు సంక్షేమం కోసం పశువుల ఆరోగ్యం కోసం క్రిటికల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ నిర్వహించనుందని, ఇందు కోసం 880 కోట్ల రూపాయలను కేంద్ర క్యాబినెట్




కేటాయించిందని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాం కింద పశువులకు వ్యాక్సిన్ వేయడంతో పాటు, తక్కువ ధరకే మందులు అందించేందుకు పశు ఔషధ కేంద్రాల ఏర్పాటు చేయనుంది. ఈ పథకంలో భాగంగా, టీకాలు వేయడం, నిఘా, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అప్గ్రేడ్ చేయడం ద్వారా పశువుల వ్యాధుల నివారణ, నియంత్రణలో సహాయపడుతుందని, అంతేకాకుండా ఈ పథకం ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. రైతులకు ఉపాధిని సృష్టిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. వ్యాధుల భారం కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా చేస్తుందని తెలిపారు. దేశంలోని అన్నదాతలకు ఏడాది పంట పెట్టుబడి సాయంగా రూ.6 వేలు అందించేందుకు అమలు చేస్తోన్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా మొత్తం మూడు విడతల్లో ఒక్కో విడతలో రూ.2 వేల చొప్పున డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటి వరకు చూసుకుంటే మొత్తం 19వ విడతలుగా 3.68 లక్షల ఓట్లు అంద జేశారని ఆయన పేర్కొన్నారు.

# గణపురం పిఎసిఎస్ లోకామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

## ముఖ్యఅతిథిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండలంఅంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గణపురంలో కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను తెలుపుతూ గ్రామీణ ప్రజలందరికీ సహకార సంఘాలు అందుబాటులో ఉంటాయని వాటి యొక్క సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకార సంఘాలను మరింత బలోపేతం చేయుటకు ప్రజలందరికీ మరిన్ని సేవలు అందించుటకు అనేక రకాల స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తూ గణపురం సంఘంలో నూతనంగా ఏర్పడినటువంటి కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రజలకు 27 రకాల ఆన్లైన్ సేవలు అందుబాటులో కి రావడం జరిగిందని ఈ కార్యక్రమంలో మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు హాజరైనారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పీఎం కే ఎస్ ఎస్ వై పథకం విశిష్టతను సదుపాయాలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు తెలియజేయడం జరిగిందని కొంతమంది సభ్యులు సభ్యత్వం కూడా నమోదు చేసుకోవడం జరిగిందని జిల్లా సహకార అధికారి మాలోతు వాల్యా నాయక్ అన్నారు. మాల్యా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 2025 వరకు అన్ని రకాల సహకార సంఘ సంస్థలకు ఫాక్స్ ,మత్స్య, చేనేత ,పాడి, స్వయం సహాయక మహిళ సంఘాలు ప్రతినెల ఒక కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు, సంఘాల సభ్యులు హాజరు కావాల్సిందిగా తెలిపారు. డిసెంబర్ 2025నెల కార్యక్రమం లో మంచి పనితీరు కనబరిచిన సంఘాలకు సిబ్బందికి అవార్డులు ప్రధానం చేయబడునని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఏఈఓ,సీఈవో పుట్ట సురేష్, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు హాజరైనారు.



# రిజర్వేషన్ల పెంపును ఆమోదించకపోతే కాంగ్రెస్,బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగబోనివ్వం





## కామారెడ్డి బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ఎక్కడైతే చేసిందో. అదే కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ చేస్తున్నాం మాట తప్పితే కాంగ్రెస్ , బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని, అవసరమైతే మేము కూడా ఢిల్లీ వస్తాం బిజెపి పై పోరాటం చేస్తాం కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. శనివారం నాడు తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత చోటే భాయ్. బడే భాయ్ కి అప్పగించారు. కోర్టులకు వెళ్తారా. లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కాళ్ల మీద పడతారా మాకు సంబంధం లేదు కానీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని కవిత హెచ్చరించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వలేదు. తెలంగాణలో కంటే ఎక్కువ ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ? బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన కులగలను నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదని, రూ 4500 కోట్లు గంగలో పోశారు కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదనీ విమర్శించారు. కులగణన చెయ్యబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి బీసీలను వంచించిందనీ, తెలంగాణ చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులను తక్షణమే పార్లమెంటు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లులను ఆమోదించడానికి తెలంగాణ బిజెపి ఎంపీలు పార్లమెంటులో గళమెత్తాలని సూచించారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర చట్టసభలు పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేయాలని, ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని సూచించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా52 శాతం అని తేలిందని, కానీ కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి ఓసీల జనాభాను పెంచారని విమర్శించారు. గ్రామాల వారీగా కులాల వారీగా జనాభా లెక్కలు బయటపెట్టాలని, డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు ? అని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ తమ పోరాటం వల్ల దిగొచ్చిన ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ వేర్వేరు చట్టాలు చేసిందని తెలిపారు. ఇది తాము సాధించిన విజయమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిన నేపథ్యంలో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని, అంటే సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితి మించిన రీత్యా కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామని వివరించారు. కాగా, పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీల కోసం రూ లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశామని గుర్తు చేశారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని, కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని, బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదని, మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ వీసీ చేశారని, అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ దని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రనంద్, మాజీ జెడ్పీటిసి, బాజిరెడ్డి జగన్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మోహన్ , మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు, యునైటెడ్ పూలే ఫ్రంట్ కోకన్వీనర్ బొల్ల శివ ప్రసాద్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, సంపత్ గౌడ్, నరాల సుధాకర్, చింత మహేష్, యునైటెడ్ ఫుల్ ఫ్రంట్ నాయకులు అలకుంటల హరి, కొట్టాల యాదగిరి, ఎత్తరి మారయ్య, గోపు సదనందు, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ , డి కుమారస్వామి, సాల్వాచారి, డి నరేష్ కుమార్, గురం శ్రవణ్, అశోక్ యాదవ్,లింగం శాలివాహన, పుష్ప చారి, మధు , విజయ్ జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

## తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు రాజ్ పురోహిత్ గణేష్

**అక్షర విజేత, గణపురం:**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవంపురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు రాజ పురోహిత్ గణేష్ .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గణేష్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో 29 మార్చి 1982 తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపై హైదరాబాదు నడిబొడ్డున ఎన్టీఆర్ స్థాపించారని చైతన్య రథం పై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తెచ్చారని. తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు , పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ మండలికరణ వ్యవస్థ ద్వారా ప్రజల వద్ద పాలన స్థానిక సంస్థలఎన్నికలు బడుగు, బలహీన వర్గాలకు,రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ,ముస్లిం, మైనార్టీల సంక్షేమనానికి ఎన్నో వినూత్నమైన పథకాలు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా సాధికారతకు కృషి, మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించి రాజకీయంగా, సామాజికంగా ప్రోత్సహించారు. డ్వాక్రా గ్రూపు సంఘాలు, స్వయం సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థికంగా ఎదుగుదలకు



పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పెన్షన్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా వచ్చాయని రెండు రూపాయల కిలో బియ్యం విద్య,వైద్యం లాంటి ఎన్నో పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టి న పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాజ్ పురోహిత్ గణేష్ అన్నారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు సన్మానం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**అక్షర విజేత, గణపురం:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సందర్భంగా ఢిల్లీలోఇటీవల జరిగిన జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో పాల్గొన్న జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్ విజయలక్ష్మి, సి హెచ్ ఆనంద్, అదేవిధంగా జాతీయ స్థాయి సైక్లింగ్ కోచ్ గా ఎంపికై జాతీయ స్థాయి లో కోచింగ్ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ మమత ను శాలువాతో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రసత్యనారాయణరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో మన జిల్లాకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు పై ఆసక్తి కలిగించే విధంగా క్రీడా కార్యక్రమాలు చేపట్టాలని



# యుగానికి నాంది ఉగాది

## ఉగాది కవిత
## చిప్ప ఒదయ్య తెలుగు ఉపాధ్యాయులు

**అక్షర విజేత,చొప్పదండి:**



యుగానికి ఆది ఉగాది
విశ్వావసు నామ సంవత్సరం వచ్చింది
వసుధకు శోభను తెచ్చింది
తన శోభను దశదిశలా పరుచుకొని
పన్నీరుజల్లులా కురిసింది
భారతావనంత మురిసింది
తెలుగు ప్రజలందరికి యుగాది
తెలుగు జనులందరికి శుభోధయం
భగభగమండే భాస్కరుడు సైతం
లేలేత కిరణాలతో ఉషస్సును
పుడమినంత పరుస్తున్న వేళ
కొత్త చింతపండు పులుపుతో
కొత్త కుండలో చెరుకురసం తీపితో
వేపపూవుల పరిమళం చేదుతో
లేలేత మామిడి పిందెలవగరుతో
మిరియాల కషాయం కారంతో
చివరకు లవణంతో కలగలిసిన
ఈ ఉగాది పచ్చడి ఉప్పు, కారం,
తీపి, చేదు, పులుపు, వగరు షడ్రుచుల
మేళవింపే ఈ ఉగాది
బూరెల గుమగుమలు ఇంటిల్లి పాదికి
షడ్రషోభరితం విందు
పండుగనాడు పంచాంగ శ్రవణం
తెలుగుతల్లికి పంచామృతం
జనులందరి జాతకం ఈ విశ్వావసు
సంవత్సరంలో శోభాయమానంగా
రాశులన్ని రాగాలు తీస్తుంటే
భారతావనంత మురిసింది
చేదు జ్ఞాపకాలు మరుస్తూ
భవిష్యత్తు పై భారం వేస్తూ
సుగుణాలతో సుందరమైన
జీవితాన్ని శోభాయమానంగా
తీర్చిదిద్దుకోవడం లక్ష్యంగా
పని చేయాలని కోరుకుంట

**చిప్ప ఒదయ్య**
**చరవాణి నం 7382322134**

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ నమూనాను పరిశీలించిన పిడిఆర్ శంకర్

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



చందర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ నమూనాను పిడిఆర్ శంకర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, ఇల్లు నిర్మాణం చేసుకునే శక్తి లేనివారికి, కుటుంబ భారము మోయలేని స్థితిలో ఉన్న వారికి తక్కువ ఖర్చుతో, ఎక్కువ నాణ్యత ప్రమాణాలతో ఈ నమూనా ఇల్లను నిర్మించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి లబ్ధిదారునికి, ఇల్లును అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, వేల్పుల దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీలో సహకార గోదాం నిర్మించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రైతులు



అక్షర విజేత, గణపురం:

గణపురం మండలం లోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాల దృష్ట్యా గోదాం నిర్మించాలని శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల వినతికి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందుకూరి బ్రహ్మాచారి, మాజీ నీటి సంఘం డైరెక్టర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కిష్టంపేట పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు..



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ప్రాముఖ్యత తెలుగు సంవత్సరం, నెలలు, తిథి, వారం, నక్షత్రాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచుల (షడ్రుచులు) కలయికే ఉగాది పచ్చడి అని అన్నారు. ఉగాది పచ్చడి లాగే అన్నిటినీ కూడా విద్యార్థులు సమపాళ్లలో స్వీకరించి చదువులో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





# పండగలు సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలు

### షడ్రుచుల సమ్మేళనమే ఉగాది...
### ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ





అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

పండగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. వేములవాడ లోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా నూతన తెలుగు సంవత్సర మరియు తెలుగువారి తొలి పండుగ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారికి పోలెలు (బక్షాలు) మరియు ఉగాది పచ్చడి సమర్పించి తదుపరి విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా ఆరగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "తెలుగువారు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో తెలుగువారి తొలి పండుగైన ఉగాది ఒకటి అని, అత్యంత శ్రేష్టమైన ఈ ఉగాది పండుగను ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకుంటారని, ఉగాది పండుగను తెలుగు సంవత్సరాది అని కూడా అంటారని, ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి అని, తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని అన్నారు. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చిమిరపకాయలు వేసి ఈ ఉగాది పచ్చడిని తయారు చేస్తారని, ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్థం ఏమిటంటే ఈ సంవత్సరం అంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞతను సాధించడమేనని, ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండి వంటలు మహా నైవేద్యంగా సమర్పించి అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించి అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాన్ని ఆరగించాలని అన్నారు. పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని, అంతేకాదు పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారని తెలిపారు. మనకు ఉన్నంతలో ప్రతి పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకోవడం ద్వారా మన పిల్లలకు ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలపాలని, మన భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను భద్రంగా అందించాలని కోరారు. మన పండుగలు ఆచార, సాంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉందని, ఆరోగ్య పరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి పని చేస్తుందని, ఈ ఉగాది అందరి ఇంట ఆనందాలు నింపాలని " పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఈడుగు లక్ష్మీ, యదులాపురపు స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'వాగ్దేవి' పాఠశాలలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు





అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ విశ్వస నామ సంవత్సరం పిల్లలందరికీ ఆయురారోగ్యాలు విద్యాభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ అని, తెలుగు సంవత్సరం ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. చైత్ర శుద్ధ పాడ్యమి వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పిల్లలకి వివరించారు. అలాగే ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని అన్నారు. పచ్చడిలోని ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి, ఆనందానికి ప్రతీక, ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సంకేతం, వేప పువ్వు చేదు బాధ కలిగించే అనుభవాలు, చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు అని పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరించారు. అదేవిధంగా షెడ్రుచులతో పచ్చడిని తయారు చేసి పిల్లలందరికీ పంచిపెట్టారు. ఈ వేడుకలను పాఠశాల యాజమాన్యం పిల్లలతో అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా చదివి గొప్పగా ఎదగాలి!




అక్షరవిజేత మామడ:

కొరటికల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని ఒకట తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విజయ్ రెడ్డి,నరేష్ రెడ్డి ఎన్ఆర్ డిజిటల్ క్యాంపెనింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు కనీస అవసరాల్లో భాగమైన నాణ్యమైన స్కూల్ బ్యాగులను ఉచితం గా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల లింగారెడ్డి రెడ్డి మాట్లాడుతూ విజయ్ రెడ్డి నరేష్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కార్పొరేట్ పాఠశాలకు దీటుగా గొప్ప చదువులు చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరుని తీసుకురావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మామడ మండల ప్రధాన కార్యదర్శి నల్ల లింగారెడ్డి, ట్రస్టు నిర్వాహకులు నరేష్ రెడ్డి, విజయ్ రెడ్డి, గ్రామ నాయకులు కుంబాల చిన్నారెడ్డి, చింతనూరి కిషన్, పట్వారి నర్సారెడ్డి,సుంకరి లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి.
ఎంపీడీవో శైలజ రెడ్డి .సీఐ వెంకటేశ్వర్లు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం లో పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో

షేక్ అజామ్, ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు,ఎంపిడివో శైలజ రెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రటరీ సుజాత, పాల్గొన్ని దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ...ఉగాది,రంజాన్ పండుగలను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అజామ్ గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దుసకంటి సాయినాథ్,శేషు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

